# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 239 | సోమవారం 25 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


# సుధాకర్‌రెడ్డికి తుది వీడ్కోలు



చంద్రబాబు, రేవంత్, వెంకయ్య సహా ప్రముఖుల నివాళి

అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర.. గాంధీ వైద్య కళాశాలకు భౌతిక కాయం అప్పగింత

సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు:సీఎం చంద్రబాబు

2లో



## ఎరువుల బ్లాక్ మార్కెట్ పై
# చంద్రబాబు సీరియస్

## ధరలు పెంచితే కఠిన చర్యలే!

ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన

క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్ట

ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర?యం




# నాడు అరాచకం
# నేడు అభివృద్ధి

2లో

అప్పుల్లో జగన్‌కు, చంద్రబాబుకు ఇదే తేడా

గతంలో అడ్డగోలుగా లక్షల కోట్ల అప్పులు

అయినా అమరావతి, పోలవరం పడక

రోడ్లపై గుంతలు కూడా పూడ్చని వైనం

బటన్ నొక్కినా సంక్షేమ పథకాల్లో కోత

ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు లేవాయె

అప్పులు మినహా అభివృద్ధి జాడే లేదు

నేడు రెట్టింపు సంక్షేమం అమలు

పట్టాలెక్కిన పోలవరం, అమరావతి

ఠంచనుగా జీతాలు.. రోడ్లకు మహర్దశ

అభివృద్ధి, సంక్షేమంతో బాబు పరుగులు

వాస్తవాలు దాచి జగన్, రోతపత్రిక అక్కసు



## భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ

ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్

ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక

2లో

## కలెక్టర్లకు మరింత పవర్

భూ కేటాయింపుల్లో మరింత అధికారం

విస్తీర్ణం, ధర నిర్ణయంలో కీలక పాత్ర

ప్రభుత్వ సంస్థలకు 15 ఎకరాల వరకు కేటాయించే వెసులుబాటు

2లో

అధికారాలు పెంచనున్న రెవెన్యూ శాఖ

జిల్లాల్లో అభివృద్ధే లక్ష్యంగా నిర్ణయాలు

త్వరలో సర్కారుకు ప్రతిపాదనలు



జిల్లాల అభివృద్ధిలో కలెక్టర్లది కీలక పాత్ర. అన్ని శాఖలపైనా వారికి పట్టు ఉంటుంది. కానీ, అధికారాలు మాత్రం కొన్నే ఉంటాయి. కీలకమైన అంశాల్లో చాలా పరిమితమైన అధికారాలే ఇచ్చారు. దీంతో ఇప్పటికీ పలు విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విభాగాధిపతులు, కార్యదర్శుల స్థాయి నిర?యాల కోసం కలెక్టర్లు ఎదురు చూస్తున్నారు. తహసీల్దార్ స్థాయిలోనే నిర?యం తీసుకునే అవకాశం ఉన్న కొన్ని అంశాలు రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృతమయ్యాయి. దీంతో కొన్ని ముఖ్యమైన అంశాల్లో జిల్లా కలెక్టర్ కూడా ఏమీచేయలేక పోతున్నారు. ముఖ్యంగా భూ సంబంధిత విషయాల్లో నిర?యాల కోసం ప్రభుత్వం వద్దకు పరిగెత్తాల్సి వస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో.. 2012లో ఆంధ్రప్రదేశ్ భూ కేటాయింపు పాలసీని ఖరారు చేసే సమయంలోనే ఈ అంశంపై చర్చ జరిగింది.

# నాడు ఆరాచకం నేడు అభివృద్ధి

**నాడు :** గత జగన్ ప్రభుత్వం అప్పులు చేసింది. కానీ ఒక్క రోడ్డు కూడా వేయలేదు. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. రాజధాని అమరావతిని అటకెక్కించింది. పోలవరం ప్రాజెక్టును గాలికొదిలేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. గత ఐదేళ్లలో అభివృద్ధి అన్న మాటనే పక్కన పెట్టేసింది. మరి తెచ్చిన ఆ అప్పులను జగన్ ఏం చేశారో ఎవరికీ తెలియదు.

**నేడు :** ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం కూడా అప్పులు చేస్తోంది. అయితే రోడ్లకు మరమ్మతులు చేయించడంతో పాటు రోడ్లు వేయించింది. అమరావతి నిర్మాణ పనులు కళ్లెదురుగా కనిపిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు చేపడుతున్నారు. నేడు అభివృద్ధి పరుగులు పెడుతోంది.

**అభివృద్ధి విషయంలో బోత్ ఆర్ నాట్ సేమ్**

**సంక్షేమంలో రెట్టింపు**

**నాడు :** గత ఐదేళ్లలో జగన్ ఆరాటేంగా బటన్ నొక్కి పలు సంక్షేమ పథకాలు అమలు చేసినా.. కొన్ని హామీల విషయంలో మాట తప్పారు. మరెన్నో హామీలను విస్మరించారు.

**నేడు :** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గతంలో కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఎన్నికల హామీలను దాదాపుగా నెరవేర్చింది.

**అప్పుల విషయంలో బోత్ ఆర్ నాట్ సేమ్**

రాష్ట్ర విభజన జరిగాక ఆంధ్రప్రదేశ్ వాటాగా లక్ష కోట్ల అప్పులు వచ్చాయి. అంటే.. లోటు బడ్జెట్‌తో విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రయాణం మొదలైంది. అభివృద్ధి, సంక్షేమం అమలు చేయాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి. నాడు జగన్ సర్కారుకు అయినా, నేడు చంద్రబాబు ప్రభుత్వానికి అయినా ఇది తప్పదు. అయితే నాడు అడ్డగోలుగా లక్షల కోట్లు అప్పులు చేసి, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన జగన్.. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని విమర్శలు చేశారు. ఆయన రోత పత్రిక పెద్ద కథనం రాసింది. కానీ అప్పులు చేయడంలోనూ.. అభివృద్ధి, సంక్షేమంలోనూ వైసీపీ సర్కారుకు, కూటమి ప్రభుత్వానికి కొండంత తేడా ఉంది. నాడు అడ్డగోలుగా అప్పులు చేశారు. ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టారు. ప్రతి మంగళవారం అప్పు కోసం తిరిగారు. అయినా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటో తేదీన సక్రమంగా జీతాలు ఇవ్వలేకపోయారు. ఐదేళ్లూ ప్రతినెలా జీతాలు, పెన్షన్ల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి. ఇక అభివృద్ధి అన్న మాటే లేదు. జగన్ ఆరాటేంగా బటన్ నొక్కినా ఆ సంక్షేమ పథకాలనూ అరకొరగా అమలు చేశారు. మరి ఆ లక్షల కోట్లు ఏమయ్యాయో? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళకరంగా ఉందని జగన్ విమర్శిస్తున్న కూటమి ప్రభుత్వంలో ప్రతినెలా ఠంఛనుగా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారు. అభివృద్ధిని మళ్లీ పట్టాలెక్కించారు. గతంలో కంటే రెట్టింపు సంక్షేమం అమలు చేస్తున్నారు. నాడు జగన్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులను కూడా చెల్లిస్తున్నారు. అప్పులు చేసినా నాటి వైసీపీ పాలనకు, నేటి కూటమి ప్రభుత్వానికి ఎంతో తేడా ఉంది.

**కూటమిపై జగన్ 'భారం'** జగన్ వదిలి వెల్లిన రూ.1.35 లక్షల కోట్లకు పైగా పెండింగ్ బిల్లుల భారం కూడా చంద్రబాబు ప్రభుత్వమే మోస్తోంది. రెగ్యులర్‌గా ఉండే బిల్లులు చెల్లిస్తూనే, మరోవైపు పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు దాదాపు రూ.25,000 కోట్లు చెల్లించింది. జగన్ హయాంలో నిలిచిపోయిన 75 కేంద్ర ప్రభుత్వ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం రూ.8,000 కోట్లు ఖర్చు చేసి పునరుద్ధరించింది.

**నాడు విధ్వంసం** జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ వడ్డీలతో లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. వాటివల్ల రాష్ట్రానికి గాని, ప్రజలకు గాని ఏ ఉపయోగం లేదు. జగన్ అమలు చేసిన ఆర్థిక విధ్వంసక విధానాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుని, అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. భారీగా అప్పులు తెచ్చి కూడా ఒక్క రోడ్డు కూడా వేయలేదు. ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించలేదు. అప్పటికే అమల్లో ఉన్న ఏ ప్రాజెక్టునూ ముందుకు తీసుకెళ్లలేదు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేవారు. అమరావతిని కాదని మూడు రాజధానులంటూ ఐదేళ్లూ గడిపేశారు. ఐదేళ్లలో 3 సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు, 6 సార్లు కరెంటు చార్జీలు, 3 సార్లు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారు. ఇవి చాలవన్నట్టు చెత్తపన్ను పేరుతో జనాల జేబులు గుల్ల చేశారు. లిక్కర్ స్కామ్‌లో దోపిడీకి అంతేలేదు. ఇలా ఒకవైపు లక్షల కోట్ల అప్పులు చేస్తూ.. మరోవైపు జనాల జేబులకు చిల్లులు పెట్టారు. బటన్ నొక్కుతున్నాం, ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామంటూ ప్రకటనలు ఊదరగొడుతూ.. మరోవైపు లబ్ధిదారుల జాబితాలో కోత పెట్టారు. మరి లక్షల కోట్ల అప్పులను జగన్ ఏం చేశారో?

**నేడు వికాసం** ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పులు చేస్తున్నా జగన్‌తో పోల్చితే వడ్డీరేట్లు తక్కువ. జగన్ తెచ్చిన ఎక్కువ వడ్డీరేట్లను తగ్గించుకోవడానికి బ్యాంకులతో మాట్లాడుతున్నారు. ఈ అప్పులతో, రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నారు. రూ.10,000 కోట్లతో తల్లికివందనం, 3,173 కోట్లతో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కూడా ప్రారంభించారు. పోలవరాన్ని పట్టాలెక్కించారు. రూ.1,000 కోట్లతో డయాఫ్రమ్ వాల్ కడుతున్నారు. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సాయం చేశాయి. అమరావతిలో గ్రామకంఠాల్లో గల 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. సీఆర్‌డీఏ నిధులతో విజయవాడ, గుంటూరులో భూగర్భ డ్రైనేజీ పనులు చేసేలా టెండర్లు పిలవబోతున్నారు. అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జగన్ చేసిన అప్పులపై చంద్రబాబు ప్రభుత్వం ప్రతినెలా అసలు, వడ్డీలు చెల్లిస్తోంది. ఏడాదికి ఈ మొత్తం దాదాపు రూ.70,000 కోట్లకు పైనే. జగన్ 12 నుంచి 13 శాతం వడ్డీరేట్లకు ఎడాపెడా అప్పులు తెచ్చారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారింది. ఆర్‌బీఐ నేరుగా అసలు, వడ్డీని రాష్ట్ర ఖజానా నుంచి మినహాయించుకుంటుంది. అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాక మిగిలిన డబ్బుతోనే ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, జీతాలు, పెన్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులన్నింటినీ తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగిస్తున్నారు. గతంలో జగన్ కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను కూడా దారి మళ్లించడంతో ఆ పథకాలు నిలిచిపోయాయి. దీంతో కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయి. వాటిని చంద్రబాబు ప్రభుత్వం పునరుద్ధరించింది.

# సుధాకర్‌రెడ్డికి తుది వీడ్కోలు

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డికి ప్రభుత్వం అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలికింది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి ఉదయం 10 గంటలకు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు ఆయన భౌతిక కాయాన్ని తీసుకువచ్చారు. అక్కడ ప్రజలు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు సురవరం భౌతిక కాయానికి పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించేందుకు అంతిమ యాత్ర మొదలైంది. ఇందులో భాగంగా హిమాయత్‌నగర్ వై జంక్షన్ వరకు పోలీసుల మార్చ్ సాగింది. అక్కడి నుంచి రెడ్ వాలంటీర్లు కవాతు చేశారు. నారాయణగూడ చౌరస్తా, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్ మీదుగా యాత్ర సాగింది. సాయంత్రం 4.45 గంటలకు సురవరం భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అంటూ కార్యకర్తలు పాటలు పాడుతూ సుధాకర్‌రెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు.

**రేవంత్, చంద్రబాబు నివాళి..** సీపీఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి పేరును శాశ్వతంగా గుర్తుండేలా చేస్తామని, ఈ మేరకు క్యాబినెట్‌లో చర్చించి నిర?యం తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వారిని తమ ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. మఖ్దూం భవన్‌లో సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి రేవంత్ నివాళులు అర్పించారు. సురవరం మృతి సీపీఐకి, దేశానికి తీరని లోటని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి చంద్రబాబు అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురవరంతో తనకు సుదీర్ఘ స్నేహం ఉందని చంద్రబాబు తెలిపారు. ఆయనకు అనేక ఉద్యమాలు నడిపిన అనుభవం ఉందని అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సురవరం భౌతిక కాయానికి నివాళులు అర్పించి, సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



**సురవరం మా తొలి ప్రొఫెసర్**

**గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర**

సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం స్ఫూర్తిదాయకం. ఆయన గాంధీ కళాశాల విద్యార్థులకు తొలి అనాటమీ ప్రొఫెసర్ అవుతారు. ఆయన శరీరం ద్వారా ఎంతో మంది విద్యార్థులు వైద్య శాస్త్రాన్ని నేర్చుకుంటారు. ఆయన కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

# బార్.. బేర్

దరఖాస్తుల సమర్పణకు గడువు సమీపిస్తున్నా రాష్ట్ర నూతన బార్ విధానానికి స్పందన కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 840 బార్లకు లైసెన్స్‌లు ఇవ్వడానికి నోటిఫికేషన్ జారీచేస్తే.. ఈ వారం రోజుల్లో కేవలం 30 దరఖాస్తులే వచ్చాయి. దరఖాస్తులు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు. మరో రెండ్రోజులే గడువున్నా వ్యాపారుల్లో పెద్దగా స్పందన కనిపించకపోవడంతో ఎక్సైజ్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. కొత్త పాలసీ విఫలమవుతుందన్న ప్రచారం ఉధృతమైంది. ఆదివారం రాత్రి వరకు కృషా? జిల్లాలో 13, కర్నూలు-1, నంద్యాల-1, ఎన్టీఆర్-7, పల్నాడు-1, ప్రకాశం-3, తిరుపతి-1, విజయనగరం-1, కడప జిల్లాలో రెండు వచ్చాయి. వీటిలోనూ నాలుగు దరఖాస్తులు వచ్చిన బార్లు రెండే ఉన్నాయి. నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ తీయరు. అంటే లాటరీ తీయదగిన స్థాయిలో దరఖాస్తులు అందింది కేవలం రెండు బార్లకు మాత్రమే. కాగా సుమారు వెయ్యి మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారు రూ.5 లక్షలు చెల్లించి తుది దరఖాస్తులు సమర్పిస్తారా అనేది అనుమానంగా మారింది. ఒకవేళ వారంతా దరఖాస్తులు సమర్పించినా 30 శాతం బార్లే లాటరీలోకి వస్తాయి. 840 బార్లకు లాటరీ తీయాలంటే మొత్తం 3,360 దరఖాస్తులు రావాలి. అది కూడా ప్రతి బార్‌కు నాలుగు చొప్పున దరఖాస్తులు అందాలి. ఒకవేళ ఏదైనా బార్‌కు నాలుగు కంటే ఎక్కువ దరఖాస్తులు వేస్తే మొత్తం దరఖాస్తుల సంఖ్య ఇంకా పెరగాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే చివరికి సగం బార్లకైనా వస్తాయా అనే అనుమానం కలుగుతోంది. బార్లకు ఇచ్చే మద్యంపై అదనపు పన్ను, నాలుగు దరఖాస్తులు తప్పనిసరి అనే నిబంధనలను వ్యాపారులు వ్యతిరేకిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు ఎంత అనునయించినా ముందుకు రావడం లేదు. మరోవైపు.. ప్రతికూలంగా ఉన్న నిబంధనలను సవరిస్తారని వ్యాపారుల్లో ప్రచారం జరుగుతోంది. నాలుగు దరఖాస్తులు తప్పనిసరి నిబంధనను తొలగిస్తారని, అదనపు పన్ను మినహాయింపు వస్తుందని వారు ఎదురుచూస్తున్నారు. కానీ అధికారులు మాత్రం పాలసీలో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టంచేస్తున్నారు. ఈ మార్పులపై ప్రభుత్వం ఆలోచన కూడా చేయలేదు. దీంతో కొత్త పాలసీ నీరుకారిపోయే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.



# నీటిలో విషం కలిపిన టీచర్‌పై హత్యాయత్నం కేసు




తాగునీటిలో విషం కలిపి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుడు పెండ్యాల రాజేందర్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. అతడిని పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలనుసారం ఈ చర్యలు తీసుకున్నట్టు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. మరోవైపు రాజేందర్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్టు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ నెల 21 రాత్రి తాగునీటి ట్యాంకులో ఉపాధ్యాయుడు రాజేందర్ గడ్డి మందు కలిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. హాస్టల్ ప్రత్యేక అధికారిపై నెపాన్ని నెట్టేందుకు కుట్ర చేసినట్లు తేలింది. ఈ ఘటనలో 11 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకున్నారు. విద్యార్థులపై విష ప్రయోగానికి పాల్పడిన రాజేందర్‌ను కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అ?ధ్యక్షుడు దిలీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

# కలెక్టర్లకు మరింత పవర్

భూ సంబంధిత విషయాల్లో కలెక్టర్లకు అధికారం ఇచ్చే అంశంపై అప్పట్లోనే దృష్టి పెట్టారు. కానీ, ఎలాంటి నిర?యం తీసుకోలేదు. భూకేటాయింపుల ప్రక్రియను రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృతం చేశారు. ఇప్పుడు ఆ విధానం వచ్చి 13 ఏళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లకు కీలక అధికారాలు ఇచ్చి, కొన్ని అంశాల్లో పాలనా నిర?యాలను మరింత సులభతరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, విభాగాలకు వాటికి అవసరం ఉన్న మేరకు భూములను జిల్లా స్థాయిలోనే కలెక్టర్ కేటాయించేలా, ఆ భూముల ధరలను నిర?యించేలా అధికారం కల్పించాలని భావిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ సంస్థలకు 5 ఎకరాల మేరకు భూమిని కేటాయించే అధికారం కలెక్టర్లకు ఉంది. అదేవిధంగా భూమి ధరను రూ.50 లక్షల వరకు ఖరారు చేసే అధికారం కూడా ఇచ్చారు. కానీ, రాష్ట్రస్థాయిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ భూ నిర్వహణ సంస్థ(ఏపీఎల్ఎమ్ఏ) ఆ బాధ్యతను తీసుకుంది. దీంతో కలెక్టర్లకు అధికారం ఉన్నా అది ఆచరణలోకి రాలేదు. ఫలితంగా కలెక్టర్లు ఇప్పటికీ భూ సంబంధిత కీలక ప్రతిపాదనలు ఏపీఎల్ఎమ్ఏకే పంపిస్తున్నారు. ప్రతిపాదనలు సిద్ధం: జిల్లా స్థాయిలో ప్రభుత్వ సంస్థలు, విభాగాలకు భూములు ఇవ్వడం, ధరను ఖరారు చేయడం వంటి అధికారాలను కలెక్టర్లకు ఇవ్వాలని రెవెన్యూ శాఖ నిర?యించింది. ఒకవేళ ఇప్పటికే ఆ అధికారాలు ఉంటే మరింతగా వాటిని పెంచి అమలు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. ఈ దిశగా రెవె న్యూ శాఖ తాజాగా కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. జిల్లా అభివృద్ధికి అవసరమైన మేరకు ప్రభుత్వ విభాగా లు, సంస్థలు, ఇతర అవసరాలకు భూములు కేటాయించే అధికారం కలెక్టర్లకే ఉండాలని, అది సరిగ్గా అమలుకాని పక్షంలో ఇకపై ఖచ్చితంగా అమలయ్యేలా విధివిధానాలు ఉండాలని రెవెన్యూశాఖ ప్రతిపాదనల్లో పేర్కొంది. ప్రభు త్వ సంస్థలు, కార్పొరేషన్లు, విభాగాలు, పరిశ్రమ లు, ఇతర అవసరాలకు భూములు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు ఉండాలని స్పష్టం చేసింది. అయితే, ఎవరికి ఎంత భూమి కేటాయించే అధికారం ఉండాలి?. వాటి ధరను ఎంత మేరకు కలెక్టర్ ఖరారు చేసే అధికారం ఇవ్వాలన్న దానిపై ప్రభుత్వ స్థాయిలోనే నిర?యం తీసుకోవాలని పేర్కొంది.

**ప్రతిపాదనల్లోని కీలక అంశాలు** 1. ప్రభుత్వ పాఠశాల, కాలేజీ, ఆస్పత్రులు, ఆఫీసు భవనాల కోసం జిల్లాస్థాయిలో 10-15 ఎకరాలు, అంతకుమించి కేటాయించే అధికారం. 2) కేటాయించే భూమి ధరను సగటున ఎకరం రూ.50 లక్షల నుంచి కోటి వరకు ఖరారు చేసే అధికారం. 3) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, చట్టబద్ధమైన సంస్థలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వ్యవస్థలకు వాటి ప్రాథమిక అవసరాలను బట్టి కలెక్టర్ 10-15 ఎకరాలకు కేటాయించే అధికారం. 4) ప్రైవేటు కంపెనీలు, సంస్థలకు భూములు ఇవ్వాలనుకుంటే, అందుకు అవసరమైన ప్రతిపాదనలను రాష్ట్రస్థాయిలో ఏపీఎల్ఎమ్ఏ ఆమోదానికి కలెక్టర్ నివేదించాలి. 5) ఆ తర్వాత మంత్రివర్గం ఆమోదం కోసం ఏపీఎల్ఎమ్ఏ ఫైలును పంపించాలి.

# భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందరాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

# ఐడియా అదిరిందిగా..



పొలానికి కూలీలను తీసుకెళ్లడానికి, పంట ఉత్పత్తులను ఇంటికి తీసుకుని రావడానికి ఓ రైతు కొత్తగా ఆలోచించాడు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం గౌరిపురానికి చెందిన రైతు ఆడారి మోహన్‌కు ఐదెకరాల పొలం ఉంది. గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ పొలంలో పని చేయడానికి 10 మంది కూలీలు అవసరం. వీరిని పొలానికి తీసుకెళ్లిన ప్రతిసారీ రూ.200 ఖర్చవుతోంది. ఈ ఖర్చును తగ్గించుకోడానికి మోహన్ కొత్తగా ఆలోచించారు. తన ఆలోచనను వర్క్‌షాపు నిర్వాహకుడికి చెప్పి.. తన బైక్‌కు చిన్న ట్రాలీలాంటిది చేయించుకున్నారు. ఇప్పుడు పావు లీటరు పెట్రోలుతో.. ఆటో కోసం ఎదురుచూసే పని లేకుండా కూలీలను పొలానికి తీసుకెళ్తున్నానని రైతు చెప్పారు. పంట ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకునేందుకూ ఈ ట్రాలీ ఉపయోగపడుతోందని, దీని తయారీకి రూ.15వేలు అయిందని తెలిపారు.

# మద్యం తాగి వేధిస్తున్నాడని భర్తపై భార్య దాడి

మద్యం తాగి తరచూ వేధిస్తున్నాడని భర్తపై భార్య దాడి చేసిన ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన పర్వతం గంగరాజుకు లక్ష్మీతో 25 ఏళ్ల క్రితం వివాహమైంది. గంగరాజు ఇటీవల తరచూ మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య, పిల్లలతో గొడవ పడుతున్నాడు. దీంతో భార్యభర్తల మధ్య కొంత కాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి. శనివారం మద్యం తాగి ఇంటికి వచ్చిన గంగరాజు.. భార్య లక్ష్మీతో గొడవకు దిగాడు. ఎదురుతిరిగిన లక్ష్మీ.. భర్త గంగరాజు నోట్లో గుడ్డలు కుక్కి దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన గంగరాజును పెనుబల్లి ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. లక్ష్మీపై వీఎం బంజర్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# కర్నూలులో 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ప్రారంభం

## ప్రజలు, పోలీసులు సైక్లింగ్ చేయాలి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులో ప్రజలు మరియు పోలీసుల కోసం 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ప్రధాన ఉద్దేశ్యం**

ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి ఆదివారం పోలీసులు, ప్రజలు సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక ద ృఢత్వం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం. ఈ సందరరేగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ... ప్రజలంతా వ్యాయామాలు చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆగస్టు 24 నుంచి ప్రతి ఆదివారం ప్రజలు, పోలీసులు సైక్లింగ్‌లో పాల్గొనే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సైక్లింగ్ ద్వారా వాహన కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబ శ్రేయస్సుకు కొంత సమయం కేటాయించాలని కోరారు. సైక్లింగ్ ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు.

**ర్యాలీ వివరాలు**

కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ ఓల్డ్ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ మీదుగా తిరిగి జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఏఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, రెండవ పట్టణ సీఐ నాగరాజా రావు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది మరియు యువ విద్యార్థులు పాల్గొన్నారు.

# బలవంతపు ఉమ్మీద్ పోర్టల్ అమలుచేయెద్దు.

## ప్రభుత్వానికి నంద్యాల ముస్లిం జేఏసి అభ్యర్థన.



**పల్లె వెలుగు నంద్యాల.** బలవంతపు ఉమ్మీద్ పోర్టల్ అమలు చేయవద్దని ముస్లిం జేఏసీ ప్రభుత్వానికి అభ్యర్థించారు. ఈరోజు నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా, గౌరవాధ్యక్షులు ఎస్.అబ్దుల్ సమద్, ఎస్. ఎండి. అబులైస్ ల, ఆధ్వర్యంలో స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో ఈరోజు జరిగిన జెఏసి పత్రిక విలేఖరుల సమావేశంలో కో కన్వీనర్ మస్తాన్, ట్రెజరర్ ఎస్పీ బాష, ఎస్డిపిఐ ఎజాజ్ హుసేన్, మజీద్ ఖాన్, ఎఐఎంఐఎం అయ్యుబ్, సమీర్,వెలేరే పార్టీ మన్సూర్ బాషా, మౌలానా హుస్సేన్, ఎంహెచ్పీఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వక్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా భారతదేశంలో అన్ని ముస్లిం ప్రజాసంఘాలను కలుపుకొని సుప్రీంకోర్టులో ఈ చట్టాన్ని సవాలు చేసిందని, వాజ్యం ఇంకా సుప్రీంకోర్టులో నడుస్తూ ఉండగానే, ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆన్లైన్ చేయమనడాన్ని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖండిస్తున్నదని అన్నారు. ఇది వక్ఫ్ఆస్తుల రక్షణకు విఘాతం అని అభిప్రాయ పడుతూ, వక్ఫ్ ఆస్తుల రక్షకులైన ముతవల్లిలను దీనికి సహకరించవద్దని ఆదేశిస్తున్నదనీ, వారి ఆదేశాల మేరకు నంద్యాల ముస్లిం జేఏసీ ఈ పత్రిక సమావేశం నిర్వహిస్తున్నదని అన్నారు. నారా చంద్రబాబునాయుడు వక్ఫ్సవరణ బిల్లుకు. మద్దతు ఇవ్వకముందు, తాము ముస్లింలకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చి, ముస్లింలకు ఏమాత్రం నమ్మకం లేని,ఇష్టంలేని, సవరణ చట్టానికి మద్దతు ఇవ్వడమే కాక, నేడు ఇతర రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలో ఉమీద్ పోర్టల్ ను,వక్ఫ్ బోర్డు వారిచే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వారు ఖండించారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని సంతోషపరచడానికి ముస్లింల వక్ఫ్ఆస్తులను పణంగా పెట్టి కూటమి ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతున్నదని అభిప్రాయపడ్డారు. ఉమీద్ పోర్టల్ %--% ప్రభుత్వం చెప్పే ఉద్దేశాలు ు ముస్లిం పర్సనల్ లా బోర్డు అభ్యంతరాలు ఇలా క్రింది విధంగా ఉన్నాయన్నారు.

1.దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వక్ఫ్ఆస్తుల డిజిటల్ రిజిస్ట్రీ తయారు చేయడం. ఇది వక్ఫ్ బోర్డుల స్వతంత్రతను దెబ్బతీస్తుంది, అన్ని రికార్డులు నేరుగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వెళ్తాయి.

2.వక్ఫ్ భూములను ఆన్‌లైన్‌లో మానిటరింగ్ చేయడం, మ్యాపింగ్ చేయడం. భూములను పునర్వర్గీకరించి, ఆక్రమణ పేరుతో స్వాధీనం చేసుకునే అవకాశం పెరుగుతుంది.

3.రాష్ట్ర వక్ఫ్ బోర్డులను ఒకే కేంద్రీక ృత వ్యవస్థలో కలపడం. రాష్ట్రాలు, సమాజం తమ ఆస్తులపై నేరుగా నియంత్రణ కోల్పోతాయి.

4.ఆస్తుల వివరాలు, కిరాయిదారులు, ఆదాయాలు పారదర్శకంగా ఉంచడం. పారదర్శకత పేరుతో ప్రభుత్వం ఆస్తుల డేటాను వాడుకొని వేలం లేదా ప్రభుత్వ వినియోగానికి మళ్లించవచ్చు.

5.వక్ఫ్ ఆస్తుల వివాదాలు, ఆక్రమణలు తగ్గించడం. ఇది ముస్లిం ఆస్తులపైనే లక్ష్యం. ఇతర మతాల ఆలయాలు/చర్చిలు/గురుద్వారాలు ఇలాంటి కేంద్ర నియంత్రణలో లేవు. 6.సమాజ హితం కోసం వక్ఫ్ ఆస్తులను సమర్థవంతంగా వినియోగించడం. వక్ఫ్ అనేది మతపరమైన దానంబీ ప్రభుత్వ జోక్యం మత స్వేఛ్ఛ(ఆర్టికల్ 25 %డ% 26) ఉల్లంఘన.

**సారాంశం:** ప్రభుత్వం పారదర్శకత, సమర్థత పేరుతో ఈ పోర్టల్ తెచ్చింది. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ మాత్రం దీన్ని ముస్లిం ఆస్తులను కేంద్రం స్వాధీనం చేసుకునే పద్ధతిగా చూస్తోందని అన్నారు.

# కర్నూలులో రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్:

## నేర ప్రవృత్తి మానుకోవాలని సూచన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: జిల్లాలో నేరాలను అరికట్టడానికి కర్నూలు పోలీసులు కీలక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, నేరచరిత్ర ఉన్నవారు, మరియు చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

**పోలీసుల సూచనలు** ఈ కౌన్సిలింగ్‌లో పోలీసులు మాట్లాడుతూ, రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గట్టిగా హెచ్చరించారు.పోలీసులు మాట్లాడుతూ, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ చర్యల ద్వారా జిల్లాలో శాంతిభద్రతలను కాపాడాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం నేరాలను నియంత్రించడానికి మరియు సమాజంలో శాంతిని నెలకొల్పడానికి పోలీసుల నిబద్ధతను తెలియజేస్తుంది.



# రజక విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

### ఆదోనిలో రజక కమ్యూనిటీ హాల్ కి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.15 లక్షలు కేటాయించిన ఎంపీ నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తెలుగుదేశం పార్టీకి బీసీ లు వెన్న ముక్కలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలోని అంబెడ్కర్ భవన్ లో నిర్వహించిన రజక విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రజక విద్యార్థులకు ఎంపీ ప్రతిభా పురస్కారాలు అందజేశారు... ఈ సందర్బంగా ఆదోనిలో రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహాయం అందించాలని రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ఎంపీ నాగరాజు ను కోరగా, దీని పై స్పందించిన ఆయన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.15 లక్షలు కేటాయించారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీసీ లను అనగదొక్కిందని ఆరోపించారు... బీసీల అభివ ృద్ధి కి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు..ఇక రజకుల సమస్యల పరిష్కారానికి తనవంతు క ృషి చేస్తానన్న ఎంపీ నాగరాజు, ఇప్పటికి గ్రామాల్లో రజకులు చిన్న చూపుకు గురవుతున్నారని, రజక పిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు ..ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, రజక సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు...



# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 13 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. షేక్ అబ్దుల్ ఆర్మాన్ కు రూ. 19,944, మరియమ్మకు రూ.65వేలు, షేక్ షేకూన్ కు రూ.61,572, లక్ష్మీ నారాయణకు రూ.1,25,343, మీసాల మాధవస్వామికి రూ.85వేలు, రెహాన సుల్తాన్ కు రూ.25,574, నజీర్ అహ్మద్ కు రూ.55వేలు, నీలం మాధవరాయుడు కు రూ. 1,19,708, రాజకుమార్ రెడ్డికి రూ. 1,14,574, షేక్ ఖాజాబీకు రూ. 1,04,196, సుబ్బరామయ్యకు రూ.71,922, గౌండ అబ్దుల్ వహీద్‌కు రూ.43,565, ఉప్పు రామ పద్మజకు రూ.3,35,520ల చెక్కులు మంత్రి టి.జి భరత్ అందజేశారు. మొత్తం రూ. 12,26,918ల విలువ చేసే చెక్కులు అందజేశారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ క ృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:00 గంటల నుండి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని, ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించే ఫిర్యాదులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. కాలనీలలోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి స్థానిక సమస్యలను ప్రజలు నేరుగా వచ్చి వివరించవచ్చని కమిషనర్ తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం నిర్దేశిత గడువులు నిర?యించబడతాయని, ప్రతి ఫిర్యాదు పురోగతిని ఎప్పటికప్పుడు %ట్ట్రజూం://వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో పౌరులు స్వయంగా పరిశీలించవచ్చని ఆయన వెల్లడించారు. ప్రజలు ఈ వేదికను సమర్థవంతంగా వినియోగించుకొని, నగర అభివ ృద్ధి, సమస్యల పరిష్కారంలో భాగస్వాములవ్వాలని కమిషనర్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు.

# బండి ఆత్మకూరులో గుడిసె దగ్ధం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 24 :** బండి ఆత్మకూరు లోని షెడ్యూల్ కులాలకు చెందిన కాలనీలో ఆదివారం జరిగిన ఒక ప్రమాదంలో దర్గా మరియమ్మ అనే మహిళకు చెందిన గుడిసె పూర్తిగా కాలిపోయింది. విద్యుత్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. గుడిసెలోని ఇంటి సామాను వంట సామాన్లతో పాటు బీరువాలోని రెండున్నర తులాల బంగారు 50 వేల రూపాయల నగదు కూడా పూర్తిగా కాలి పోయాయి. గుడిసెలోని సామానంత పూర్తిగా కాలిపోవడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమను వెంటనే ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏ కోడూరులో కార్డెన్ సెర్చ్ చేసిన పోలీసులు




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 24 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో ఆదివారం ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కార్బన్ సెర్చిని నిర్వహించారు. గ్రామంలో పది ద్విచక్ర వాహనాలకు సంబంధించి నెంబర్ ప్లేట్లు లేని విషయాన్ని పోలీసులు గుర్తించారు బైక్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో శేఖర్ అని వ్యక్తి ఇంటిని తనిఖీ చేసి ఇంట్లో పది క్వార్టర్ బాటిళ్లను, పుల్లయ్య అనే వ్యక్తి దగ్గర 11 క్వార్టర్ బాటీల్లను స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసులను నమోదు చేశారు. ఈ సందరరేగా గ్రామ ప్రధాన కూడలిలో ఎస్ఐ జగన్మోహన్ అవగాహన సదస్సును నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని సూచించారు. హెల్మెట్ వాడకంతో పాటు అతివేగాన్ని కూడా తగ్గించుకోవాలని దీని వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని అన్నారు. సైబర్ నేరాలు, సమాజంలో జరుగుతున్న మోసాలను గురించి ప్రజలకు ఎస్ఐ వివరించారు

# సీఎం సహాయ నిధికి చిరంజీవి కోటి విరాళం



**విజయవాడ చీఫ్ బ్యూరో ఆగస్టు 24** ఆంధ్రప్రదేశ్ సీఎం సహాయ నిధికి ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి విరాళం అందించారు. హైదరాబాదులో సీఎం చంద్రబాబు నాయుడు ను ఆదివారం కలిసి ఆయనకు అందజేశారు ఈ సందరరేగా వీరి మధ్య దాదాపు 45 నిమిషాల పాటు చర్చ జరిగింది సహాయం అందించిన చిరంజీవికి చంద్రబాబు క ృతజ్ఞతలు తెలిపారు సేవా కార్యక్రమంలో ముందుండే మెగాస్టార్ చిరంజీవి గతంలోనూ వరద సహాయం కింద కోటి రూపాయలు అందజేశారని గుర్తి చేశారు.

# రహదారి విస్తరణ బాధితులకు టిడిఆర్ బాండ్ల పంపిణీ

## తొలుత ముగ్గురికి అందజేసిన కమిషనర్ పి. విశ్వనాథ్ త్వరలో మరో 40 మందికి ఇస్తామని వెల్లడి మిగిలిన ప్రభావితులు అభివృద్ధికి సహకరించాలి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర పరిధిలో ఎన్‌హెచ్ 340సి జాతీయ రహదారి విస్తరణలో స్థలం కోల్పోయే బాధితులకు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్ల జారీ ప్రక్రియ ప్రారంభించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో స్థలం కోల్పోతున్న ముగ్గురు బాధితులకు టిడిఆర్ బాండ్లను అందజేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ%శొ% శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి ఎస్.ఎస్. గార్డెన్స్ వరకు ఎన్‌హెచ్ 340సి జాతీయ రహదారిని 100 అడుగులుగా వెడల్పు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మొత్తం 2.34 కి.మీ పొడవున ఈ విస్తరణలో 201 ఆస్తులు ప్రభావితమవగా, 178 ఆస్తులు పూర్తి ప్రభావితం అవుతున్నాయన్నారు. ఈ క్రమంలో తొలుత భూములు కోల్పోయిన ముగ్గురు బాధితులకు టిడిఆర్ బాండ్లు అందజేశామన్నారు. త్వరలో మరో 40 మందికి బాండ్లు అందిస్తామన్నారు. ప్రభావిత ఆస్తిదారులకు ఇప్పటికే 159 నోటీసులు జారీ చేయగా, 110 మంది సమ్మతిపత్రాలు ఇచ్చారన్నారు. రహదారి విస్తరణకు ప్రజలు ఇస్తున్న సహకారం అభినందనీయం అన్నారు. నగర భవిష్యత్ రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో మేలు చేస్తుందని, మిగిలిన ప్రజలు కూడా సహకరించి నగర అభివ ృద్ధికి తోడ్పడాలని కోరారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జాయింట్ కలెక్టర్ బి. నవ్య రహదారిని సందర్శించారని, గతంలో బాధితులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించినట్లు కమిషనర్ గుర్తుచేశారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ





పాణ్యం. ఎస్.కొత్తూరు. ఆగస్టు 24. పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష? ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందరరేగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామ ృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# వజ్రం వరించేనా.. అద ృష్టం కలిసొచ్చేనా..!







మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వజ్రాల అన్వేషణకు ఆదివారం ప్రజలు వందల సంఖ్యలో తరలివచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కురవడంతో ప్రకాశం,కృష?, గుంటూరు, నంద్యాల తదితర జిల్లాలకు చెందిన ప్రజలు తరలివచ్చి వజ్రాలను అన్వేషిస్తున్నారు. ఒక్క వజ్రం దొరికితే తమ తలరాత మారిపోతుందన్న ఆశతో వజ్రాలు వెదుకుతున్నారు.వర్షం పడగానే ఏదో ఒక వజ్రం దొరుకుతుందని, దాంతో లక్షాధికారులు కావొచ్చనే ఉద్దేశంతో అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు.ఎన్నో ఏళ్లకు పైగా ఇక్కడ వజ్రాల కోసం అన్వేషణ జరుగుతోంది.దీంతో ఇక్కడ వజ్రాల వేట నిరంతరం కొనసాగుతోంది. ప్రతీ ఏటా పిల్లా పాపాలతో ఇక్కడికి వచ్చి, కొన్ని రోజుల పాటు ఉంటారు. గత కొన్ని రోజుల క్రితం వజ్రాలు దొరికాయని ముమ్మరంగా ప్రచారం జరిగింది. దీంతో తండోపతండాలుగా ప్రజలు తరలివస్తున్నారు. వజ్రాల వేట పూర్తవగానే వెళ్లిపోతారు.అధిక సంఖ్యలో వజ్రాలు వెతుకునేందుకు వస్తున్నారు. ఒక్కటైనా వజ్రం దొరక్కపోతుందా అని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే తలదాచుకుంటున్నారు. అక్కడే వంట చేసుకుని తింటూ రోజుల తరబడి తమ అద ృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వజ్రాల వేట సాగుతోంది. ఒక్క వజ్రం దొరికితే తమ తలరాత మారిపోతుందన్న ఆశతో వజ్రాలు వెదుకుతున్నారు. రంగు రాళ్లు కనిపిస్తే వెంటనే, అది వజ్రమా కాదా అని పరిశీలిస్తుంటారు. ఇక్కడ వజ్రాలు దొరుకుతాయి అనే ప్రచారంతో ప్రజలు వస్తుంటారు. ఆంజనేయపురం గ్రామంలో కొందరు అద్దెకి ఇల్లను తీసుకొని, అక్కడే ఉంటూ వజ్రాల కోసం అన్వేషిస్తుంటారు.

# పెట్రోల్ బంకును ప్రారంభించిన టిడిపి రాష్ట యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక ఆటోనగర్ ఎదురుగా ఎస్.మహబూబ్ బాషా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫిల్లింగ్ స్టేషన్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ శరవేగంగా అభివ ృద్ధి చెందుతున్న నంద్యాల నియోజకవర్గం ఆటోనగర్ ప్రాంతంలో అనేక సంస్థలు రావటం చాలా సంతోషగా ఉందన్నారు. ఇక్కడికి వచ్చే ప్రజలకు నాణ్యతతో కూడిన పెట్రోల్ , డీజిల్ అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం వాహనదారులకు పెట్రోల్ , డీజిల్ పట్టి ఎస్ఎం ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు ఎస్.మహబూబ్ బాషా ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆశ్రాఫ్ , ఎం. ఆఫ్సార్ బైగ్ , దీపక్ రెడ్డి, జోసఫ్, నూర్ భాషా, సర్దార్, ఆటోనగర్ జాకీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నూర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా వ్యాప్తంగా 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహణ.



## 70 మోటార్ సైకిళ్ళు,50 మద్యం బాటిళ్లు,20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి ,నేరాల నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున నంద్యాల జిల్లా వ్యాప్తంగా 10 పోలీసు స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1. నంద్యాల సబ్ డివిజన్ బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎ.కోడూరు గ్రామం నందు మరియు గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పసురపాడు నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 వాహనాలను మరియు 21 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 2. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దకంబాలురు నందు మరియు కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జగజ్జనని నగర్ గ్రామం నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 3. డోన్ సబ్ డివిజన్ నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామం మరియు డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనివెంకటనాయుని పల్లె నందు బేతంచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోనిదుర్గా పేట నందు ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 27 మోటార్ సైకిళ్లను,15 క్వాటర్ బాటిల్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది. 4. ఆత్మకూర్ సబ్ డివిజన్ ఆత్మకూర్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని కొట్టాల చెరువు నందు మరియు ఆత్మకూర్ రూరల్ సర్కిల్ పాములపాడు పోలీసు స్టేషన్ పరిదిలోని ఎర్రగూడూరు నందు మరియు నందికొట్కూరు టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని శికారిపేట నందు ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిళ్లను,14 క్వాటర్ బాటిల్లును,20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం ఊటను ద్వంశం చెయ్యడం జరిగింది. ఈ సందరరేగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ?ంగా తనిఖీ చేశారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా మరియు అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ ద్వారా అరికట్టుటకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాదాల పై స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు.





# సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్

## భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డి డాక్టర్ జీవి. ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 24 పల్లె వెలుగు కడప మాధవి కన్వెన్షన్ హాల్ నందు కడప తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి గారి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , లిడా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి

# మట్టి వినాయకుని విగ్రహాలే పూజిద్దాం.. రాష్ట మంత్రి టి.జి భరత్

## మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మంత్రి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మట్టి వినాయకుని విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రజలను కోరారు. కర్నూలు నగరంలోని వెంకటేష్ థియేటర్ ప్రక్కనున్న పాత గోశాల వద్ద గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో వేముల రమేష్ ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాతబస్టాండులో వాసవీ ఏజెన్సీస్ యజమాని శేషఫణి మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి టి.జి భరత్ పాల్గొని ప్రజలకు విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలు పూజిస్తే పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుందన్నారు. తమ టీజీవీ సంస్థల తరఫున కర్నూలు నగరంలో మట్టి వినాయకుని విగ్రహాలే పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా కర్నూల్లో అన్ని పండుగలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు.



# బిసి రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం

రాష్ట్రంలోస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణా ప్రభుత్వం ఉద్యుక్తమవుతోంది ఇందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో ప్రత్యేకంగా సమావేశమై కసరత్తు చేసింది. రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన చేపట్టిటనట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ సందరరేగా చెప్పారు. ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్లు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపీరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో పెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపినట్లు కమిటీ పేర్కొంది.

# నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అదేశాలమేరకు ఫిట్ ఇండియా కార్యక్రమం లో భాగంగా "సండే అండ్ సైకిల్" నంద్యాల జిల్లా వ్యాప్తంగా సైకిల్ ర్యాలిని నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగం.





## సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

**పల్లె వెలుగు నంద్యాల.** కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అదేశాలమేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు "సండే ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ పచ్చ జండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లా వ్యాప్తతంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా శారీరక శ్రమ తగ్గించుకునేందుకు ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగించడం వలన శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని కావున సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసు అదికారులు తెలిపారు .

# సదరం వెరిఫికేషన్ లో శారీరక వైకల్యంతో రెండు కాళ్లు సచ్చు బడిన , మానసిక దివ్యాంగులకు తీవ్ర అన్యాయం చేసిన కూటమి

**ప్రొద్దుటూరు ఆగష్టు 24 పల్లె వెలుగు** మున్సిపల్ పార్కు వద్ద ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్" అఫ్జల్" సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ "దివ్యాంగుల ఆర్థిక భరోసా మీద గొడ్డలి పెట్టిలాగా "తయారైనది. "పుట్టుకతో పోలియో వ్యాధితో కాళ్లు స్వఛపేడిన , మానసిక దివ్యాంగులకు అది పూర్తిగా నయం కాదు, వయసు పెరిగే కొద్దీ శరీరం సహకరించక ఇబ్బంది పడుతున్న శారీరక వికలాంగులకు,"వెరిఫికేషన్ పేరుతో" దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా అంగవైకల్యంతో తీసుకుంటున్న అర్హులైన దివ్యాంగుల పింఛన్లను రద్దు చేయడం బాధాకరమైన విషయమని ఇది కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం సహితుకమైన చర్య కాదని తెలియజేశారు . అన్ని రకాల దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న అధికార యంత్రాంగంఈ నెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు. కొత్త సదరం సర్టిఫికెట్లలో" అనేక తప్పులు "ఫోటోలు, పర్సంటేజ్లు ,తప్పుగా నమోదు చేయడం జరిగింది. సెర్ోమంత్రి "కొండపల్లి శ్రీనివాస్ గారు" చెప్పిన స్టేట్మెంట్ ప్రకారం దివ్యాంగులలో టెంపరరీ సర్టిఫికెట్ వచ్చిన వాళ్లకు నోటీసులు రద్దుచేసి, వాళ్ల పింఛన్ కంటిన్యూ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పాత సర్టిఫికెట్ల గురించి ఆయన మెన్షన్ చేయలేదు. సదరం సర్టిఫికెట్ లో జరిగిన తప్పులు , సవరించడానికి అవకాశం ఇస్తున్నట్లు,ఆప్షన్ ఇవ్వడానికి గాని ,ఆయన ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వం ఏ ఒక్కరికి పెన్షన్లు తీసేయలేదని డబ్బా కొట్టుకోవడం



తప్పు ఏమి లేదు. ఈ సదరం వెరిఫికేషన్ లో చాలామంది శారీరక ,మానసిక ఆర్థోపెడిక్ వారికి తీవ్రమైన అన్యాయం జరిగింది. ప్రభుత్వం,రీ వెరిఫికేషన్ నందు కొత్త సదరం సర్టిఫికెట్లలో జరిగిన తప్పులు, ఫోటోలు ,పేర్లు సవరించడానికి దివ్యాంగులకు అవకాశం పెంచాలని కోరుతూ ఈ కార్యక్రమంలో కాజా మొహిదీన్, మహేష్ కుమార్ , ఓబులేసు నారాయణస్వామి, గుర్రప్ప, అబ్దుల్ రషీద్, యదార్థుడు ఇతరులు పాల్గొన్నారు .

# రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అజరామం

## రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ

**ఆళ్లగడ్డ ఆగస్టు 24 పల్లె వెలుగు**
ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుంటామని రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో క్లబ్బు సాధారణ సమావేశం అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి వై పాపిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు బాలి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, న్యాయవాదులు శ్రీనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రముఖ వస్త్ర వ్యాపారస్తులు శబరీష్ సత్యం, సురేష్, మా టీవీ ప్రసాద్, పాల్గొన్నారు. ముందుగా ప్రార్థనాగీతంతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం క్లబ్ మాజీ



అధ్యక్షులు విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే రోటరీ క్లబ్ సేవా కార్యక్రమంలో అగ్రస్థానంలో ఉందని, అలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కూడా క్లబ్బు స్థాపించినప్పుడు నుండి నేటి వరకు సేవా దృక్పథంతో పని చేస్తున్నామని అలాగే రాబోయే దినాలలో ఒక నూతన ఒరవడితో క్లబ్బు సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నాటి పూర్వ వైభవం తెచ్చేందుకు నూతన అధ్యక్ష కార్యదర్శులు ముందుంటారని రోటరీ అంటేనే సేవా సేవా అంటేనే రోటరీ ఆళ్లగడ్డలో రోటరీ క్లబ్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు దిగ్విజయంగా నడుస్తుందని ఆ పంథాను ఇలాగే కొనసాగించాలని, అందుకు రోటరీ క్లబ్ సభ్యులందరూ తమ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు చేయడంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు ప్రత్యేక స్థానం ఉందని సెప్టెంబర్ లో , ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామన్నారు.

అందుకు సభ్యులందరూ ముక్తకంఠంతో ఏకాభిప్రాయం తెలిపారు. సీనియర్ న్యాయవాది సుబ్బారెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుందన్నారు. మా టీవీ ప్రసాద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా ప్రసంగించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ బైసాని రవి ప్రకాష్, మాట్లాడుతూ సభ్యులందరి సహాయ సహకారాలతో, అందరి అభిప్రాయాలు మేరకు తమ శక్తి వంచన లేకుండా ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు .

# సైక్లింగ్‌ను ఆరోగ్యకరమైన అలవాటుగా స్వీకరించాలి

## జమ్మలమడుగు డిఎస్పీ వెంకటేశ్వరరావు

**జమ్మలమడుగు ఆగస్టు 24 పల్లె వెలుగు** శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యాన్ని సంరక్షణ కోసం సైక్లింగ్‌ను ఆరోగ్యకరమైన అలవాటుగా స్వీకరించాలని జమ్మలమడుగు డిఎస్పీ వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు ఫిట్ నెస్ కి దోసే ఆదా హౌర్ హరే " అనే ప్రచార సందేశంతో ఉదయం 6.30 గంటలకు



సైక్లింగ్ కార్యక్రమాన్ని మహిళా జూనియర్ కళాశాల నుంచి గూడెం చెరువు సర్కిల్ వరకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి సైక్లింగ్ ఎంతగానో ఉపయోగకరమన్నారు రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యకరంగా ఉండేందుకు ఈ సైక్లింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ , రూరల్ సీఐ లు నరేష్ బాబు, భాస్కర్ రెడ్డి, మహిళా ఎస్సై హైమావతి, మైలవరం, పెద్దముడియం ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో 10 వాహనాలు స్వాధీనం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కర్నూలు డీఎస్పీ ఆధ్వర్యంలో 10 పోలీసు బృందాలు ఈరోజు ఉదయం 6 గంటల నుంచి కర్నూలు 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధవారపేటలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో రౌడీలు, అనుమానిత వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో నంబర్ ప్లేట్లు లేని, సరైన రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో కర్నూలు 1వ, 2వ, 3వ, మరియు 4వ పట్టణ పోలీస్ స్టేషన్లకు చెందిన సీఐలు, 10 మంది ఎస్ఐలు, 40 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని, నేరాలను అదుపు చేయడమే దీని ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. నగర ప్రజలు కూడా సహకరించి, సమాచారాన్ని అందించాలని వారు కోరారు.



# ఆటోను ఢీకొన్న లారీ

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం సీతారామాపురం గ్రామ సమీపంలోని నంద్యాల-గాజులపల్లె జాతీయ రహదారి వద్ద ఆటోను లారీ ఢీకొందని స్థానికులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామ సమీపంలో ప్రయాణికులను ఎక్కించుకొని నంద్యాలకు వెళ్తున్న సమయంలో గిద్దలూరు నుంచి వస్తున్న



లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడటంతో అందులోని ప్రయాణికులకు గాయాలైనట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి గాయాలు.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన ఉత్తులూరి నరసింహ అనే గిరిజన వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం చలమా రేంజ్ అడవి ప్రాంతం పరిధిలోని





సున్నం బట్టి ఏరియాలో దాడి చేసి గాయపరిచిందన్నారు. ఈ ఘటనలో ఆ వ్యక్తికి నడుము వద్ద గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు విచారణ చేపట్టారు.

# బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ప్రమాణ స్వీకార కార్యక్రమం

## బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 24** కర్నూలు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో జిల్ల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వెంకటరామరాజు, బిజెపి నాయకులు అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్, రాష్ట్ర కార్యదర్శి దేశాయ్ కృష?మూర్తితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, జిల్లాలో మరియు నియోజకవర్గాల్లో బ్రాహ్మణులకు కమిటీలు ఏర్పాటు చేసి బ్రాహ్మణులను ఐక్యతగా తీసుకువస్తామని తెలిపారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం, వారి అభివృద్ధి కోసం పోరాటాలు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో బ్రాహ్మణులకు ఇచ్చిన 11 అంశాలలో ఇప్పటివరకు మూడు మాత్రమే నెరవేర్చారని, మిగిలిన తొమ్మిది అంశాలను కూడా త్వరగా పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా, "అపకరణ భవనం", "కమ్యూనిటీ హాల్స్", "స్మశానం" వంటి వాటికి వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలని కర్నూలు జిల్లా బ్రాహ్మణ కమిటీ సభ్యుల తరఫున వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నిధులు కేటాయించి కమ్యూనిటీ హాల్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గురురాజ్ దేశాయ్ ఎకగ్రీవంగా ఎన్నికయిన జిల్ల కార్యవర్గ సభ్యులకు సర్టిఫికెట్ లను ప్రదానం చెసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర ముక్య కార్యదర్సులు, బ్రహ్మణ యువ నాయకులు ఎమ్మిగనూరు నియొజకవర్గ బ్రహ్మణులు పాల్గోన్నారు.

# ఎరువుల దుకాణాలు మరియు నిల్వచేసే గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారుల బృందం.

**నంద్యాల ప్రతినిధి : ఆగస్టు 24 (పల్లె వెలుగు)** 24.08.2025 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియా మరియు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల యందలి ఎరువులు దుకాణాలు మరియు నిల్వ చేసే గోడౌన్ లను ఏ ఎస్ పి. మందా



జావలి ఆధ్వర్యంలో రెండు బృందాలుగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ఏ ఎస్ పి. జావలి సుదర్శన్ ట్రేడర్స్, రేఖా గోడౌన్స్ మరియు సమర సింహ రెడ్డి గోడౌన్స్ మరియు టౌన్ సీఐ ఆధ్వర్యంలో ఎన్. రామ కృష? రెడ్డి గోడౌన్స్, ఆవాజ్ గోడౌన్స్ యందు యూరియా నిల్వలు మరియు ధ్రువ పత్రాలు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలోమండల వ్యవసాయ అధికారి, ప్రసాద రావు , తాలూకా సీఐ ఈశ్వరయ్య , టౌన్ సీఐ కంభగిరి రాముడు , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి, నంద్యాల.



# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు... డీఎస్పీ ప్రమోద్.

**రుద్రవరం. పల్లె వెలుగు :** యూరియా రైతులకు పంచకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం రుద్రవరం లోని 4 రసాయనిక ఎరువుల దుకాణాలను ఎస్సై మహమ్మద్ రఫీ, వ్యవసాయవిస్తరణ అధికారి రాజు, వీఆర్వో అంకాలు కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రసాయనిక



ఎరువులు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. అనంతరం డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ యూరియా ను ప్రభుత్వము నిర?యించిన ధరకే విక్రయించాలన్నారు. కొందరు డీలర్లు యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. అందువల్ల దుకాణాల యజమానులు యూరియా కొరత సృష్టించకుండా రైతులకు యూరియా బస్తాలను విక్రయించాలన్నారు. ఎవరైనా యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పెద్ద కంబలూరు గ్రామంలో పోలీసుల సోదాలు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో ఆదివారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించారు. సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఎస్సై మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది రౌడీషీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర కలిగిన వారి ఇళ్లలో సోదాలునిర్వహించారు. అనంతరము వాహనాల తనిఖీలు నిర్వహించగా 11 మోటార్ సైకిల్ పట్టు పడగా వాటికి ఎటువంటి పత్రాలు, రసీదులు లేనందున వాటిని పోలీసులు సీజ్ చేశారు. ఈ సందరరేగా సిఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందరరేగా గ్రామంలో మండపాలు ఏర్పాటు చేసుకోవడం ఊరేగింపు ఉత్సవాలు సందరరేగా ఎటువంటి గొడవలు పడకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరైనా గొడవలకు పాల్పడిన అల్లరి చేసిన అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శారీరక దృఢత్వం సంపూర్ణ ఆరోగ్యానికి సైక్లింగ్

## దువ్వూరు లో ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్

## సైక్లింగ్ అనేది సహజసిద్ధమైన వ్యాయామం – దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్

**దువ్వూరు ఆగస్టు 24 పల్లె వెలుగు** శారీరక ద ృఢత్వం,సంపూర? ఆరోగ్యానికి సైక్లింగ్ ఎంతో దోహదపడుతుందని దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ పేర్కొన్నారు.ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎస్సై సిబ్బందితో కలిసి సైక్లింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ సైక్లింగ్ సహజసిద్ధమైన వ్యాయామమని తెలిపారు. ప్రతి ఆదివారం పోలీసులు, ప్రజలు సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక ద ృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు. సైక్లింగ్ వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక ప్రశాంతతకు సాయపడుతుందన్నారు.క్రమం తప్పకుండ సైక్లింగ్ చేయడం వల్ల క్యాలరీలు ఖర్చయి బరువు తగ్గడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సైక్లింగ్ సహాయపడుతుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది తో పాటు ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొద్ది సమయాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. వ్యక్తిగత ఆరోగ్యంపై ద ృష్టి సారించినపుడే కుటుంబం సంతోషంగా ఉంటుందని,ఆధునిక జీవన శైలి లో వాహనాలలో ప్రయాణించడం అందరికి అలవాటుగా మారిందని, సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మద్యం మత్తులో విద్యుత్ లైన్మెన్.





**రుద్రవరం. పల్లె వెలుగు :** రైతులకు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాల్సిన లైన్మెన్ వినోద్ ఎప్పుడు చూసిన మద్యం సేవిస్తూ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని రైతు లు వినియోగదారులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల వివరాల మేరకు మండల కేంద్రం రుద్రవరంలో విద్యుత్తు లైన్మెన్ గా వినోద్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారము యధావిధిగా మద్యం సేవించి మోటార్ సైకిల్ ను కూడా నడిపే స్థితుల్లో లేక ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ విధులను నిర్వహించడం లేదని రైతులు తెలిపారు. రుద్రవరంలోని ఓ మద్యం దుకాణంలో ఏర్పాటు చేసిన సిట్టింగ్ రూములో కూర్చుని మద్యం సేవిస్తూ అక్కడికి వచ్చిన రైతులను ఇష్టానుసారంగా బూతులు తిడుతూ గోల చేశారని గ్రామస్తులు తెలిపారు. ఎక్కడైనా పొలంలో విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అక్కడికి కూడా మద్యం సేవించి వచ్చి పనులు చేస్తాడని ఆ సమయంలో కూడా పొలంలోనే పడిపోతాడని రైతులు తెలిపారు. డ్యూటీ సమయంలో కూడా విధులు సక్రమంగా నిర్వహించని ఇలాంటి వ్యక్తిపై విద్యుత్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు రైతులు వినియోగదారులు కోరుతున్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గం సమీక్ష సమావేశం

## కర్నూలు జిల్లా ఇంచార్జ్ చిందనూరు నాగరాజ్

## రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 24** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలో రామతీర్థం నందు బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిందనురు నాగరాజు అదేవిధంగా మరొక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఒక క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక జాతీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ యొక్క గొప్పతనాన్ని కార్యకర్తలకు వివరిస్తూ పార్టీలో చాలా క్రమశిక్షణ కలిగినటువంటి కార్యకర్తలకు పార్టీ ఏం చేయడానికి అయినా సిద్ధంగా ఉందని అక్కడున్న కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరిగింది. మరియు ఆలూరు నియోజకవర్గం, మండలాల కమిటీల గురించి నియోజకవర్గం అధ్యక్షులైన కొమ్మ రమేష్ ను వివరాలు అడిగి తెలుసుకుని భవిష్యత్తులో సెక్టర్ కమిటీ,బూత్ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని నియోజకవర్గాల కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగింది. మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో మనం ఒక గుర్తింపు పొందిన నాయకులకు నిలబడాలంటే పనిచేయాలని ఎవరు చెప్పింది కొద్దిగా నమ్మకూడదని భారత దేశంలో ఈ ఎక్కువగా ఆదరణ బహుజన్ సమాజ్ పార్టీ అని తెలియజేశారు. దేశపు జాతీయ పార్టీలలో అతిపెద్ద మూడో జాతీయ పార్టీ గుర్తింపు పొందిన బహుజన పార్టీలో మనం పనిచేస్తున్నామని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామేలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, ఆస్పరి మండల అధ్యక్షులు అశోక్ ఆదోని నియోజకవర్గంనాయకులు అమిలి వాలా ఫయాజ్ బాషా, అబ్రహాము, అక్బరు నాయకులు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో ఉల్లి, పత్తి రైతులకు నష్టపరిహారం అందించాలి





## వైయస్సార్ పి ఇన్చార్జి బుట్టా రేణుక డిమాండ్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 24** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదివారం ఎమ్మిగనూరు నియోజకవర్గం, గొనెగండ్ల మండలంలో కురిసిన అకాల కుండపోత వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఉల్లి, పత్తి పంటలను పరిశీలించారు. రైతుల పొలాల్లో నీటిముగ్గలో కూరుకుపోయిన పంటలు, కూలిపోయిన మొక్కలు, పాడైపోయిన పంటల స్థితిని రైతులు స్వయంగా వివరించారు.

పర్యటనలో బుట్టా రేణుక రైతుల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. రైతులు పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, రుణాల భారంతో కుటుంబ ఖర్చులు, విద్య, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడం కూడా సవాలుగా మారిందని, తక్షణ సహాయం అవసరమని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందరరేలో బుట్టా రేణుక మాట్లాడుతూ, రైతుల సమస్యలను సమగ్రంగా అంచనా వేసి ప్రతి రైతుకి తక్షణ నష్టపరిహారం ప్రభుత్వం అందించాలి అని డిమాండ్ చేశారు. పంట బీమా క్లోయిమ్‌లు ఆలస్యం కాకుండా, ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ నిధులను తక్షణమే చెల్లించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టంగా తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, సాగు కోసం అవసరమైన ఇతర వస్తువులు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని బుట్టా రేణుక సూచించారు. ఇలాంటి తక్షణ సహాయ చర్యలు తీసుకోవడం ద్వారా రైతులు భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను సక్రమంగా కొనసాగించగలరని ఆమె అన్నారు. రైతులకు ధైర్యం కల్పిస్తూ, వైయసీఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్కన ఉందని హామీ ఇచ్చారు. “ప్రతి గ్రామానికి వెళ్లి రైతుల సమస్యలను నేరుగా ప్రభుత్వ ద ృష్టికి తీసుకువెళ్తాం. రైతులు భయపడకూడదు. తక్షణ సహాయం అందించబడేలా చేస్తాము” అని ఆమె పేర్కొన్నారు. పర్యటనలో వారు రైతుల సమస్యలను పరిశీలించి, తక్షణమే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం, రుణాల పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టాలని బుట్టా రేణుక డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వాతావరణ మార్పుల కారణంగా కుండపోత వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. పొలాల్లో నీరు నిలిచిపోవడం, చెరువులు నిండిపోవడం వల్ల పంట నష్టం తీవ్రత పొందుతోంది. బుట్టా రేణుక తక్షణమే నష్టపరిహారం, రుణాల పునర్వ్యవస్థీకరణ, వడ్డీ మాఫీ వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు భవిష్యత్తులో మళ్లీ సాగు చేయగలిగేలా, వ్యవసాయ కార్యకలాపాలు సక్రమంగా కొనసాగించే విధంగా ప్రభుత్వం తక్షణమే ఆర్థిక మరియు సాంకేతిక మద్దతు అందించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టంగా తెలిపారు. రైతుల సమస్యలను పూర్తి స్థాయిలో అంచనా వేసి, సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపడితే, రైతులు భవిష్యత్తులో వ్యవసాయం కొనసాగించడం ద్వారా స్వయం నిర్ధారణ సాధించగలుగుతారు అని బుట్టా రేణుక అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శంకరమ్మ సర్పంచ్ .%దీ.ు%. గంగాధర్. వెంకటేష్. %ణ%. ఆనంద్ రెడ్డి. రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి కాశిరెడ్డిబి ప్రతాప్ వి జాన్ పెద్ద నాగన్న. %=% నరసింహారెడ్డి %ఎ% భాష మొహమ్మద్ బిటి చిన్న గిడ్డయ్య %తీ% రవి కుమార్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# 103 డిఏపి బస్తాలు సీజ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 24 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో ప్రశాంతి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం నందు 103 బస్తాల డిఏపి ఎరువులను సీజ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆదివారం రాత్రి తెలిపారు. ప్రశాంతి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం నందు ప్రభుత్వం నిర?యించిన బిజెపి ధర 1350 కాగా నాగరాజ్ అనే రైతుకు 1420 రూపాయలకు అమ్మినట్లు ఫోన్పే ద్వారా లావాదేవీలు విచారించి ఎమ్మార్పీ కన్నా అధిక ధరకు విక్రయించినట్లుగా నిర్ధారించుకొని ఈసీ ఆక్ట్ 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సదరు దుకాణం నందు లక్ష 39వేల 50 రూపాయల విలువగల సీజ్ చేసినట్లు ఏవో తెలిపారు. తదుపరి చర్య నిమిత్తము ఉన్నతాధికారులకు 6ఎ కేసు రిపోర్టు పంపిస్తామని తెలిపారు. ఈ తనిఖీలు యువత పాటు కర్నూలు విజిలెన్స్ అండ్ ఎనోర్స్మెంట్ ఎస్ఐ ఎస్ఐ వెంకట ప్రసాద్ బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# వ్యాపారవేత్తలుగా ఎదగడానికి బిజినెస్ ఆలోచన సదస్సులే వేదిక

**పాణ్యం,ఆగస్టు 24,పల్లె వెలుగు:** విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి స్పార్క్ ట్యాంకు వంటి బిజినెస్ ఆలోచన సదస్సులు వేదికగా మారతాయని ఆర్జియం ఇంజనీరింగ్ కళాశాల హెచ్ ఓ డి భాస్కరరావు పేర్కొన్నారు. కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన స్పార్క్ ట్యాంక్ బిజినెస్ అవగాహన సదస్సులో అన్ని విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందరరేగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి నవనీత, ఉపయోగితా, మార్కెట్ సామర్థ్యము, ప్రదర్శన నాణ్యత ఆధారంగా మూడు బ ృందాలను విజేతలుగా ప్రకటించారు. విద్యార్థుల్లో వ్యాపార సూత్రాలు ఆలోచనలు పెంపొందించడానికి ప్రయోగ వ్యాపార ఆలోచనలు గుర్తించడం కొత్త ఆలోచనలు ఆవిష్కరించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన ఈ కార్యక్రమం ద్వారా పెంపొందిస్తున్నట్లు తెలిపారు ఈ పోటీలలోని విజేతలు యురేకా పోటీలో కళాశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గోపి క ృషా?రావు,సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్,లెనిన్, రంగస్వామి,వెంకటేశ్వర్లు, ఫణీశ్వర హరగోపాల్, ముర్తుజా,.జీవన్ కుమార్, రామక ృష? పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ఆదేశాలతో మట్కారి వీధి నందు కరెంట్ పోల్ మార్పు చేసిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

## ఆదోని మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ శాంతమ్మ.





**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 24** ఆదోని పట్టణంలోని మట్కర్ వీధి నందు దాదాపుగా 30 సంవత్సరాలు నుండి ఇనుప కరెంటు స్తంభం ఏర్పాటు చేసినారు ఆ స్తంభం కుళ్ళి పోవడంతో ప్రజలకు ఇబ్బంది పడుతుందని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి మట్కర్ వీధి నందు పర్యటంలో భాగంగా అక్కడ సమస్యలను మున్సిపల్ మాజీ చైర్మన్ శాంతామ్మ ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి వార్డ్ ప్రజలు తెలియజేయడంతో ఆదోని పట్టణ విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పాత ఫోల్ మార్చాలని ఉన్నత అధికారులకు ఆదేశించడం అయినది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 24 (పల్లె వెలుగు)** మంగపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన యువకుడు సెంట్రింగ్ పనులకు వెళ్తున్న యువకుడు మండలంలోని నర్సాపురం– కొత్తపేట రోడ్డు జబ్బోనిగూడెం మూలమలుపు వద్ద వేగం అదుపుతప్పి కూలీలను తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని చెట్టుకు ఢీ కొట్టాడు. ఈ ఘటనలో నిఖిల్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రతక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కమలాపురం సాయిబాబా టెంపుల్ ఏరియాకు చెందిన నిఖిల్ కొత్తపేటలోని ఓ భవనం సెంట్రింగ్ రాడ్ బెండింగ్ పనులు చేయడానికి వెళ్తున్న క్రమంలో జబ్బోనిగూడెం క్రాస్ వద్ద పొలంలో కలుపు తీస్తున్న కూలీలు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో వారి తప్పించబోయి బైక్ వేగం అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టడంతో నిఖిల్ తలకు తీవ్రంగా గాయాలై స్ప ృహకోల్పోయినట్లు తెలిపారు. స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

# రండి కదలి రండి ఆదోని జిల్లా సాధనకై

**ఆదోని జిల్లా సాధన కోసం పోరాటం చేద్దాం.**
**ఐదు నియోజకవర్గాల ప్రజలు కలిసి పోరాడుదాం.**
**ఆదోని జిల్లా సమితి సాధన కరపత్రాలు విడుదల.**
**ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్.**

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 24** ఆదోని జిల్లా సాధన కోసం పోరాటం అంతిమ దశకు చేరుకుంది ,కాబట్టి ఆదోని డివిజన్ ఐదు నియోజకవర్గాల ప్రజలు గొంతు ఎత్తాల్సిన అవసరం ఏర్పడింది. మేము వివిధ ప్రజాసంఘాలు, కార్మిక, కర్షక, వ్యాపార రంగాల సంఘాలను కలిసి ఆహ్వాన పత్రిక అందించి ఆదోని జిల్లా సాధన కోసం కదిలి రావాలని కోరుతున్నాము. ఈ రోజు ఆదోని జిల్లా సమితి పత్రిక విడుదల కార్యక్రమం మునిసిపల్ కార్యాలయం వద్ద జరిగింది. ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు కాబట్టి ఆదోని ప్రజలంతా వివిధ సంఘాల నాయకులు, సామాన్యులు సైతం ఈరోజు ఆదోని జిల్లా కోసం కదిలి రావాలని పిలుపునిస్తున్నాము. ఆరేళ్లుగా నేను ఆదోని జిల్లా సమితి ఏర్పాటు చేసి ఆదోని జిల్లా కోసం పోరాడుతున్నాను. ఆదోని జిల్లా కోసం మీ దగ్గరలోని తహసిల్దార్ లేక సబ్ కలెలెక్టర్ కు లేక మీ ఆర్. డి.ఓ.గాని ఆదోని జిల్లా డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు ఇవ్వాలని ప్రజలందరినీ ఆదోని జిల్లా సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఎంత ఎక్కువ మంది విజ్ఞప్తి చేసే అంత తొందరగా ఆదోని జిల్లా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ,ఈ అవకాశం వదులుకోవద్దని పిలుపునిస్తున్నాను. మంచి తరుణము మించిన దొరకదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నందున ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కులమతాలు,వర్గాలకు అతీతంగా ప్రతి వ ృత్తి వారు, ప్రతి వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ఆదోని జిల్లా కోసము ముందుకు కదలిరావాలని పిలుపునిస్తున్నాను. ఖచ్చితంగా ఆదోని జిల్లా కనుచూపుమేరలో ఉంది,కావున జిల్లా సాధించటానికి ప్రతి ఒక్కరు ముందుకు కదిలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా 29వ తేదీన కర్నూలుకు రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, మంత్రి సత్య కుమార్ జిల్లాల ఏర్పాటు, జిల్లాల సరిహద్దుల గురించి వినతిపత్రం తీసుకోడానికి వస్తున్నారు, కర్నూలుకు వెళ్లి కూడా మంత్రులను కలవాలని పిలుపునిస్తున్నాము. అందరూ కలిసి పోరాడితే ఆదోని జిల్లా సాధ్యమే.కార్యక్రమంలో అధ్యక్షులు నూర్ అహ్మద్, నరేంద్ర యాదవ్, ఇర్షాద్, జహీర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైమ్ ప్లస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సంతాన సాఫల్య కౌన్సిలింగ్ శిబిరం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు మండలం ఆర్. కొంతలపాడు గ్రామంలో ఆదివారం ప్రైమ్ ప్లస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య కౌన్సిలింగ్ శిబిరం నిర్వహించారు. గ్రామంలోని అశోక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైమ్ ప్లస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో డాక్టర్ అపురూప దంపతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్లు వివరించారు. ముఖ్యంగా, ప్రస్తుత జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పోషకాహారమైన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా పురుషులు మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని నొక్కి చెప్పారు. ఈ సందరరేగా, దంపతులకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. సంతాన సాఫల్యం కోసం మరిన్ని వివరాలు, నాణ్యమైన చికిత్స కోసం కర్నూలు నగరంలోని ప్రైమ్ ప్లస్ ఆసుపత్రిని సంప్రదించి, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు పొందవచ్చని ఆస్పత్రి బ ృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రైమ్ ప్లస్ వైద్య బ ృందం, సిబ్బంది, కొంతలపాడు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎరువుల, పురుగుమందుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు:

### ఎవరైనా అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు: సిఐ దస్తగిరి బాబు ఎస్సై చిన్న పీరయ్య: వ్యవసాయ అధికారి సుధాకర్:



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీన ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని ఎరువులు, మరియు పురుగు మందులు విక్రయిం చే అన్ని దుకాణాలపై శిరివెళ్ళ సీఐ దస్తగిరిబాబు, ఎస్సై పీరయ్య యాదవ్ పోలీస్ సిబ్బంది వ్యవసాయ అధికారులతో కలిసి సమగ్ర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో దుకాణాలలో ఉన్న యూరియా బస్తాల నిల్వ వివరాలు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.కొంతమంది వ్యాపారులు యూరియాను స్టాక్ నిల్వ ఉంచి, అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూఎవరైనా వ్యాపారులు యూరియాను దాచిపెట్టి, క ృత్రిమ కొరత స ృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.రైతులకు అవసరమైన ఎరు వులు సమయానికి, సరైన ధరకే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్ష ణ చేస్తోందని తెలియజేశార రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు తరచూ కొసాగుతాయని శిరివెళ్ళ పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## డీఎస్సీలో వ్యవసాయ కూలీ ఇంటి నుంచి మెరిసిన ఆణిముత్యం

### మూడు ఉద్యోగాలకు ఎంపికైన మద్దెల చంద్రశేఖర్.



**పల్లె వెలుగు:నంద్యాల రూరల్** నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామానికి చెందిన మద్దెల పుల్లయ్య%--%చిన్న వెంకటమ్మ దంపతుల కుమారుడు మద్దెల చంద్రశేఖర్ మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ తను ఎంతో కష్టపడి చదివి డీఎస్సీలో ముచ్చటగా మూడు ఉద్యోగాలు సాధించాడు. కానాల గ్రామానికి చెందిన మద్దెల చంద్రశేఖర్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్.ఏ. ఇంగ్లీష్‌లో 7వ ర్యాంకు, అలాగే జోన్%--%4 పీజీటీ ఇంగ్లీష్‌లో 18వ ర్యాంకు, టీజీటీ ఇంగ్లీష్‌లో 20వ ర్యాంకు సాధించి మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల సహకారంతో ఈ విజయాన్ని సాధించానని తెలిపారు.

## వినూత్న అగ్రిటెక్ వారి జనని జీవన్ గోల్డ్, సి గోల్డ్, న్యూట్రిన్స్ వాడండి అధిక లాభలు సాధించండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 24** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, పెద్దకడబూర్ మండలంలోని జలవాడి, కంబ్లదిన్నె గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. ఎంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ాూ% సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## రుచికరమైన వంటకాలతో మల్లికార్జున మల్టీ స్పెషల్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కోడుమూరు రోడ్డు కర్నూలు నగరంలోని కోడుమూరు రోడ్డు, రేడియో స్టేషన్ పక్కన కొత్త రుచులతో కూడిన మల్లికార్జున మల్టీ స్పెషల్ ఫుడ్ కోర్ట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందరరేగా హోటల్ నిర్వాహకులు మల్లికార్జున మాట్లాడుతూ, కస్టమర్ల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేకమైన వంట నిపుణులతో (చెఫ్‌లతో) రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు.ఉదయం వేళల్లో ప్రత్యేకమైన టిఫిన్లు - దోశ, ఊతప్పు, ఇడ్లీ, వడ వంటివి, మధ్యాహ్నం వేళల్లో సులభంగా జీర?మయ్యే కొత్తిమీర రైస్, పుదీనా రైస్, కర్డ్ రైస్ వంటి మెనూలను అందుబాటులో ఉంచామని చెప్పారు. సాయంత్రం స్నాక్స్ కూడా అందిస్తున్నామని వివరించారు.నిర్వాహకురాలు రాణి మాట్లాడుతూ, ఈ ఫుడ్ కోర్ట్‌లో సామాన్యులకు కూడా అందుబాటు ధరల్లో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. నగర ప్రజలు ఈ కొత్త రుచులను ఆస్వాదించాలని ఆమె కోరారు. హోటల్ చెఫ్ మణి మాట్లాడుతూ, ఇంట్లో వంటల మాదిరిగా తక్కువ మసాలాలను ఉపయోగించి ఆరోగ్యకరమైన వంటకాలను అందిస్తామని తెలిపారు. కార్పొరేట్ హోటల్స్ స్థాయిలో ఇక్కడ నాణ్యమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోటల్ సిబ్బందితో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## నేడు-25 న బోయలకుంట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షురాలుగా కాటంరెడ్డి అరుణ ప్రమాణ స్వీకారం:

### మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి:

**శిరివెళ్ళ :- పల్లె వెలుగు**మండల పరిధిలోనిబోయలకుంట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షురాలు గా కాటంరెడ్డి అరుణ ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్వీకారోత్సవ కార్యక్రమం ఉదయం 10 గంటల సమయంలో బోయలకుంట్ల గ్రామ సొసైటీ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ళ మండల పరిధిలోని అన్ని గ్రామాల సంఘ రైతు బంధువులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం"



1996 -1997 %ూాజ% బ్యాచ్‌వెల్దండ ఆగస్టు 24 పల్లేవెలుగు దినపత్రిక వెల్దండ మండల పరిధిలోఆదివారం ఆక ృతి గార్డెన్ లో కార్యక్రమంఅంటే ఒక విద్యాసంస్థలో (జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వెల్దండ) గతంలో చదివిన విద్యార్థులు ఒక చోట కలుసుకొని, స్నేహబంధాలను పునరుద్ధరించుకొని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే కార్యక్రమం. ఈ సమావేశాలలో, విద్యార్థులు తమ గురువులను సత్కరించారు మరియు కొన్నిసార్లు సాంస్క ృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారుఈ సమ్మేళనాల్లో సాధారణంగా గురువులను సన్మానించడం:విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారుజ్ఞాపకాలు పంచుకోవడం:విద్యార్థులు తమ చిన్ననాటి, విద్యాభ్యాస సమయంలో జరిగిన సంఘటనలను, మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారుయోగక్షేమాలు తెలుసుకోవడం జరిగిందిసుమారు చాలా ఏళ్ల తర్వాత కలుసుకునే స్నేహితులు, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, వారి యోగక్షేమాలు, జీవిత విశేషాలు తెలుసుకునిసాంస్క ృతిక కార్యక్రమాలు:కొందరు విద్యార్థులు తమ తమ స ృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శించడానికి సాంస్క ృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. భవిష్యత్ ప్రణాళికలు:సామాజిక అభివ ృద్ధికి విద్యార్థులు చేస్తున్న క ృషిని అభినందిస్తూ, భవిష్యత్ కార్యక్రమాలకు సంబంధించిన చర్చలు కూడా జరుపుకున్నారు. ఇవి ఒక సంస్థలో చదువుకున్న విద్యార్థులు తమకు ఒకరితో ఒకరికి ఉన్న బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మరియు స్నేహాన్ని కొనసాగించడానికి ఒక అదుతేమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగింది

## బాబు వచ్చినా మార్పు లేదు

నవ్యాంధ్ర సమగ్రాభివ ృద్ధి విషయంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన నమూనాలు విఫలమయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక ృష? అన్నారు. తొలి ఐదేళ్లలో పోలవరం, అమరావతి జపం చేస్తూ ఇతర ప్రాంతాల అభివ ృద్ధిని చంద్రబాబు పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ సీఎం అయ్యాక బటన్ నొక్కి అకౌంట్లలో అరకొర నగదు వేసి ఓట్లు దండుకోవాలనుకున్నాడు తప్ప రాష్ట్ర అభివ ృద్ధిని గాలికొదిలేశాడని మండిపడ్డారు. తిరిగి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కూడా మార్పు లేదన్నారు. ఒంగోలులో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల్లో భాగంగా రెండోరోజు ఆదివారం ఇక్కడి ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ప్రతినిధుల సభ జరిగింది. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీవీఎన్ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభను సీపీఐ జాతీయ నాయకురాలు వహీదా నవాజ్ ప్రారంభించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, పారిశ్రామిక, ఐటీ, భూములు, అమరావతి అభివ ృద్ధిపై ప్రత్యామ్నాయ నమూనా రూపొందించి అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టాల్సి ఉందని రామక ృష? పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహమంటూ..

## ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ నిర్వహించిన ఎస్సై పరమేష్ నాయక్



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 24** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులు. ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక ద ృఢత్వం , ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు సి బెళగల్ లో ఆదివారం సండే 'స్ ఆన్ సైకిల్ " కార్యక్రమాన్ని సి బెళగల్ ఎస్సై పరమేష్ నాయక్ నిర్వహించారుఈ సంధర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఆగష్టు 24 నుండి ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్ లో పాల్గొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమమన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడటం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందన్నారు. ఆధునిక జీవనశైలిలో ద్విచక్ర వాహనాలు, కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారిందన్నారు.సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదన్నారు. వ్యాయమాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు

# ఆర్ జి కె కాలనీ చైతన్య భూమి ప్రాంగణంలో

## బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ.





**42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు.**

**తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం**

**తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్,మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ**

**మాజి కౌన్సిలర్,ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్**

**ఈ నెల ఆగస్టు 27 నుండి డిసెంబర్ 27 వరకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా అమలు చేయాలి..!**

కీసర,ఆగష్టు 24,(పల్లె వెలుగు. ) : తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గ ృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో వార వారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారికి 181వ పూలమాల కార్యక్రమానికి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల స్మరించుకొని,అనంతరం మాజి కౌన్సిలర్, ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, ఆర్ జి కే మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.పూలమాల కార్యక్రమం అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గ ృహకల్ప కాలనీకి చెందిన దళిత బిడ్డ తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ కు నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మేరకు బీసీల 42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర? మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ,

మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కువ జనాభా మన దళిత బహుజనులదేనని మనమంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా అందరం కలిసి బలంగా పోరాడుదామని పిలుపునిచ్చారు..ఎస్సీ, ఎస్టీ, బీసీలము వేరు కాదు మేమంతా ఒకటేనని ప్రజలను చైతన్య పరచడానికి,పాదయాత్ర, రథయాత్రలతో పాటు ప్రతి జిల్లాలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున దళిత బహుజనలంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత రాజేంద్రప్రసాద్, మాల సంఘం గౌరవ అధ్యక్షులు తాడేపల్లి అబ్బులు, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తగిలే రాధాక ృష?, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, మాల సంఘం కోశాధికారి చెన్నయ్య,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంఘం సభ్యులు పాడుగుల చంద్రమౌళి,కె వి రావు,జయమయ్య,మురళి, తదితరులు పాల్గొన్నారు.



# 131 డిఏపి బస్తాలు సీజ్..

## యూరియా కొరత సృష్టిస్తే చర్యలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణంలో అధిక ధరలకు విక్రయిస్తున్న 131 బస్తాల డిఏపి ఎరువులను సీజ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి ఆదివారం రాత్రి తెలిపారు. ప్రభుత్వం నిర?యించిన డిఏపి ధర రూ.1,350 ఉండగా రూ.1,400 అధిక ధరకు విక్రయించినట్లుగా నిర్ధారించుకొని ఈసీ ఆక్ట్ 1955,ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. 6.56 టన్నుల రూ. లక్ష రూ.1,76,850 విలువగల డి ఏ పి ఎరువులు సీజ్ చేసామన్నారు. 1.84 టన్నుల రూ.1,0926 విలువ గల 41 యూరియా ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు ఏవో తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం ఉన్నతాధికారులకు 6ఎ కేసు రిపోర్టు పంపిస్తామని తెలిపారు. మహానంది మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కృత్రిమంగా యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ తనిఖీలో కర్నూలు విజిలెన్స్ అండ్ ఎనోఫోర్స్మెంట్ ఎస్ఐ వెంకట ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయకుడి జీవితం

## అడ్డంకులను తొలగించే విఘ్నేశ్వరుడు





కర్నూలు: హిందూ పురాణాలలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న దేవుళ్లలో వినాయకుడు ఒకరు. గణపతి, విఘ్నేశ్వరుడు, గణేశుడు వంటి అనేక పేర్లతో పిలువబడే ఈ దేవుడు శివపార్వతుల పుత్రుడు. ఆయన జీవితం, ఆయన పుట్టుక వెనుక ఉన్న కథలు మనకు ఎన్నో విలువైన జీవిత పాఠాలను బోధిస్తాయి.

పుట్టుక మరియు ప్రాముఖ్యత

వినాయకుడి పుట్టుక గురించి చాలా పురాణాలు చెబుతున్నాయి. వీటిలో బాగా ప్రచారంలో ఉన్న కథ ప్రకారం, శివుడు లేని సమయంలో పార్వతీదేవి తన శరీరం నుండి తీసిన నలుగు పిండితో ఒక బాలుడిని సృష్టిస్తుంది. ఆ బాలుడికి ప్రాణం పోసి, తన అంతఃపుర ద్వారం వద్ద కాపలా ఉంచుతుంది. లోపలికి రావడానికి ప్రయత్నించిన శివుడిని ఆ బాలుడు అడ్డగిస్తాడు. దీంతో కోపోద్రిక్తుడైన శివుడు ఆ బాలుడి తల ఖండిస్తాడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీదేవి దుఃఖించి, తన కుమారుడికి తిరిగి ప్రాణం పోయాలని వేడుకుంటుంది. శివుడు ఆమె కోరికను మన్నించి, ఉత్తర దిశగా ప్రయాణించి కనిపించిన మొదటి జీవి తలను తీసుకొని రమ్మని తన గణాలను పంపుతాడు. వారు ఒక ఏనుగు తలను తీసుకొని వస్తారు. ఆ ఏనుగు తలను ఆ బాలుడి శరీరానికి అతికించి, శివుడు తిరిగి ప్రాణం పోస్తాడు. ఆ విధంగా ఏనుగు ముఖంతో జన్మించిన బాలుడే గణపతి. అప్పటి నుండి, అన్ని కార్యక్రమాల ప్రారంభంలో వినాయకుడిని పూజించడం ఆనవాయితీగా మారింది.

**గణేశుడు మరియు చంద్రుడు** వినాయక చవితి రోజు చంద్రుడిని చూస్తే అపనిందలు పడతారని ఒక నమ్మకం ఉంది. దీని వెనుక కూడా ఒక కథ ఉంది. ఒకసారి వినాయకుడు మోదకాలతో ఉన్నప్పుడు, చంద్రుడు ఆయనను చూసి నవ్వుతాడు. దీంతో ఆగ్రహించిన గణేశుడు చంద్రుడిని శపిస్తాడు. ఆ శాపం ప్రభావంతో చంద్రుడు తన కాంతిని కోల్పోతాడు. తప్పు తెలుసుకున్న చంద్రుడు గణేశుడిని వేడుకోగా, గణేశుడు దయతలచి వినాయక చవితి రోజు మాత్రమే చంద్రుడిని చూడకూడదని చెప్తాడు.

**గణపతి రూపం వెనుక అర్థం**వినాయకుడి రూపం ప్రతి ఒక్క భాగానికి ఒక ప్రత్యేకమైన అర్థం ఉంది.

**పెద్ద తల:** జ్ఞానానికి మరియు పెద్దగా ఆలోచించడానికి గుర్తు. **పెద్ద చెవులు:** ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినడానికి సూచన. **చిన్న కళ్ళు:** లోతైన దృష్టికి, విషయాలను సూక్ష్మంగా పరిశీలించడానికి గుర్తు.

లి పెద్ద బొజ్జ: జీవితంలో మంచి, చెడు రెండింటినీ స్వీకరించే సహనానికి ప్రతీక.

**ఎలుక వాహనం:** ఎలుక మనలోని అహం, కోరికలకు ప్రతీక. వాటిని నియంత్రించడం ద్వారా మనం విజయాలను సాధించవచ్చని సూచిస్తుంది. వినాయకుడి జీవితం మనకు ఎన్నో విలువైన పాఠాలను బోధిస్తుంది. ఎటువంటి అడ్డంకులనైనా ధైర్యంగా ఎదుర్కోవడం, జ్ఞానాన్ని పెంచుకోవడం, ఇతరులను గౌరవించడం వంటివి ఆయన రూపం ద్వారా మనకు స్పష్టంగా కనిపిస్తాయి. అందుకే వినాయకుడిని అందరూ ప్రథమ పూజ్యుడిగా పూజిస్తారు.

**అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు పద్మశాలి నాగేంద్రుడు పల్లె వెలుగు కర్నూల్ బ్యూరో**
**9490974408**

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని.





ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( పల్లె వెలుగు న్యూస్) విద్యార్థుల కనీస మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ యందు భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతుల నిర్వహణ గురించి, ఉపాధ్యాయురాలు బోధన విధానాల నిర్వహణ గురించి అడిగారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నాకు చెప్పండి అని విద్యార్థులను కోరారు. ఆదివారం అనగా ఈరోజున అనగా ములుగు జిల్లా పరిధిలోని మాధవరావుపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం గుంటోజు పావని మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల యందు విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనం సమయం ప్రకారం పెడుతున్నారా అని అడిగారు. అలాగే తరగతుల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల యందు చదివే విద్యార్థులు అందరూ నిరుపేదలు అని, వారు వారి కుటుంబాన్ని వదిలి చదువు కోసం వచ్చారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయురాల్లకు చెప్పారు. అలాగే ఎటువంటి ఇబ్బంది అయిన నాకు వెంటనే సమాచారం ఇవ్వండి అని విద్యార్థులకు చెప్పి, మీకు ఏ ఆపద వచ్చినా నాకు చెప్పండి అన్నారు. నిరుపేదల కుటుంబం నుండి వచ్చిన మీరందరూ మంచిగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి రావాలని, మిమ్మల్ని చదివించడానికి మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని తొలగించాలంటే అది చదువుతోనే సాధ్యం అని, చదువు ఉంటేనే మనకు సమాజంలో గౌరవం ఉంటుంది అని, పాఠశాల దేవాలయంతో సమానం అని, ఉపాధ్యాయులు దేవుళ్ళతో సమానం అని అన్నారు. మన యొక్క పేదరికాన్ని నిర్మూలించాలన్న, సమాజంలో గౌరవించబడాలన్న చదువు ఉండాలని, అందుకే ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదువుపై ఆసక్తిని పెంచుకుని మన జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. అలాగే మీకు ఎటువంటి ఆపద వచ్చిన, ఇబ్బంది వచ్చిన నాకు చెప్పిన మరుక్షణమే సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిట్టల రాధిక, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కుల స్వర?, పట్టణ కార్యదర్శి అల్లూరి సంధ్య, అధికార ప్రతినిధి కొయ్యడ లక్ష్మి, సహాయ కార్యదర్శి జ్యోతి తదితర నాయకురాలు పాల్గొన్నారు.



# వాస్తవాలకు పరదా

రాష్ట్ర ప్రభుత్వంపై అడ్డగోలు అబద్ధాలతో బురద జల్లుతున్న జగన్ పత్రిక.. సీఎం చంద్రబాబు జిల్లాల పర్యటనలపైనా విష ప్రచారం చేస్తోంది. వాస్తవాలను మరుగు పరిచి.. అబద్ధాలు, అసత్యాలను సృష్టించి.. ప్రజలు ఏమనుకుంటారోనన్న ఇంగితం లేకుండా, అడ్డంగా దొరికిపోయి విమర్శల పాలవుతామన్న వెరపు లేకుండా వ్యవహరిస్తోంది. దీనికి నిలువెత్తు ఉదాహరణే.. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటనపై జగన్ పత్రిక అల్లిన కట్టుకథ!. 'స్వరా?ంధ్ర.. స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పెద్దాపురంలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. దీనిలో వైద్యులు, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ క్రమంలో అధికారులు పెద్దాపురం మెయిన్ రోడ్డుపై డివైడర్ల మధ్యలో 250 మీటర్ల మేర 'స్వచ్ఛ ర్యాలీ'కి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రహదారిపై ఎడమవైపు సీఎం చంద్రబాబు ర్యాలీ, కుడివైపు సాధారణ ప్రజలు, వాహనాల రాకపోకల కోసం కేటాయించారు. కానీ, జగన్ పత్రిక మాత్రం సీఎం పర్యటనపై విషం కక్కింది. అడ్డగోలుగా అబద్ధాలు అచ్చోసింది. 'సీఎం పర్యటనలో పరదాలు' అంటూ నిస్సిగ్గుగా నిజాలు దాచి అబద్ధాలు వండి వార్చింది. ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెనుక నుంచి ఫొటోలు తీసి(ఫ్లెక్సీలపై ఎక్కడైనా ఒకవైపే సంబంధిత కార్యక్రమం వివరాలను ముద్రిస్తారు. రెండో వైపు నలుపో, తెలుపో అలానే వదిలేస్తారు.) వాటినే పరదాలంటూ పేర్కొంది. వాస్తవానికి ర్యాలీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెనుకభాగం అంతా నలుపు రంగులో ఉన్నాయి. ప్రముఖుల పర్యటనల్లో ఫ్లెక్సీల నాణ్యత కోసం ఎక్కువ ఖర్చుతో వెనుక భాగం నలుపు రంగు ఉండేలా చేస్తారు. అలా చేయడంవల్ల బ్యాక్ లైటింగ్ ఫ్లెక్సీ మీద పడకుండా నాణ్యత ఎక్కువగా ఉండి అందంగా కనిపిస్తుంది. అదే వెనుక తెలుపు రంగు ఉంటే బ్యాక్ లైటింగ్ ప్రభావం ఫ్లెక్సీ ఎదుట భాగంపై పడి ఆకర్షణీయంగా కనిపించదు. ఈ విషయం తెలిసి కూడా జగన్ పత్రిక అబద్ధాలు రాసేసింది. ఫ్లెక్సీల వెనుక భాగాన్ని ఏకంగా పరదాలుగా పేర్కొంటూ సీఎం చంద్రబాబు పాల్గొన్న ర్యాలీపై బురద జల్లింది.

**పరదాల సీఎం జగనే!** వాస్తవానికి పరదాల సంస్కృతి ప్రారంభించింది గత వైసీపీ ప్రభుత్వంలోనే. అప్పటి సీఎం జగన్ ఎక్కడ పర్యటనకు వెళ్లినా కిలోమీటర్ల కొద్దీ రహదారులకు ఇరువైపులా ఇనుప బారికేడ్లు బిగించేవారు. పరదాలు కట్టేవారు. వచ్చిన జనాన్ని కదలకుండా నిర్బంధించేలా వ్యవహరించారు. అంతేకాదు, ఎక్కడికక్కడ చెట్లను నరికేసేవారు. దీంతో అప్పట్లో జగన్‌కు 'పరదాల సీఎం'గా రాష్ట్రవ్యాప్తంగా చెడ్డ పేరొచ్చింది. గత ఎన్నికల్లో ప్రభుత్వం మారి చంద్రబాబు సీఎం అయ్యాక వీటన్నింటికీ చెక్ పెట్టారు. అసలు పరదాల ప్రస్తావన కాదు కదా చెట్ల జోలికి కూడా పోవడం లేదు. అప్పట్లో జగన్ వస్తే రహదారులపై ట్రాఫిక్ మళ్లించేసి నానా ఇబ్బందులు పెట్టారు. కానీ, ఇప్పుడు అలాంటిదేమీ లేకుండా రహదారికి ఒకవైపు సీఎం భద్రత సిబ్బంది, వాహనాలు ఉంటున్నాయి. రోడ్డుకు రెండోవైపు సాధారణ ప్రజల వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. శనివారం పెద్దాపురంలో మెయిన్‌రోడ్డుపై ఒకవైపు మాత్రమే, అదీ సీఎం పర్యటించే ప్రాంతంలో రహదారిని మూసి పక్కన రెండోవైపు ఆటోలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు, ద్వి చక్రవాహనాలు వెళ్లేలా ఎలాంటి ఆంక్షలు లేకుండా వ్యవహరించారు. జనాన్ని నిలిపివేయడంతో ట్రాఫిక్ ఆగిందని జగన్ పత్రిక రాసింది. అయితే, సీఎం చంద్రబాబు కాన్వాయ్ ప్రజావేదిక సభకు వెళ్లే క్రమంలో 10 నిమిషాలు మాత్రమే ట్రాఫిక్‌ను నిలిపివేశారు. వీవీఐపీలు ప్రయాణించిన సమయంలో ఇలా చేయడం సర్వసాధారణం. కానీ, జగన్ పత్రిక ఇదంతా దాచేసి నిస్సిగ్గుగా బురద జల్లేసి.. ప్రజల కళ్లకు విషపు రాతలతో గంతలు కట్టే ప్రయత్నం చేసింది.

